వైసీపీని వీడి జనసేన పార్టీలో పలువురు చేరిక

విశాలాంధ్ర - యలమంచిలి: మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డుకి చెందిన తాటిపాకల నాని, సెలమశెట్టి లక్ష్మీనారాయణ, బాలిరెడ్డి శివ వీరందరితో కలిసి సుమారు 10 మంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి యలమంచిలి జనసేన పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. వీరందరికీ జనసేన పార్టీ కండువావేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బద్ధపు శ్రీను, వుటకూటి రమేష్, కొఠారి శ్రీనివాసరావు, లాలం సోమనాయుడు, కర్రీ ఝాన్సీ, జై రామ్, లంక రాజు, నైదన రమేష్ తదురులు పాల్గొన్నారు.

నియోజకవర్గానికి విజన్ యాక్షన్ యూనిట్ ఏర్పాటు

- జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

విశాలాంధ్ర - అనకాపల్లి కలెక్టరేట్ : ప్రతి శాసనసభ నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తున్న విజన్ యాక్షన్ యూనిట్లను 9వ తేది సోమవారం ప్రారంభించుటకు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, నియోజకవర్గం కేంద్ర మండల అభివృద్ధి అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శాసనసభ నియోజకవర్గ మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న విజన్ యాక్షన్ యూనిట్ లను శాసన సభ్యులచే ప్రారంభించుటకు ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. ఈ యూనిట్ కు శాసనసభ్యులు చైర్మన్‌గా వ్యవహరిస్తారని, నియోజవర్గ ప్రత్యేక అధికారి, కేటాయించిన ఐదుగురు సిబ్బంది యూనిట్లో ఉంటారని తెలిపారు. యూనిట్‌లకు కేటాయించిన సిబ్బంది వెంటనే రిపోర్టు చేయాలని ఆదేశించారు. జిల్లాస్థాయి, నియోజకవర్గ స్థాయిలో ఏర్పాటు చేస్తున్న విజన్ యాక్షన్ యూనిట్‌లు సోమవారం నుండి పూర్తిస్థాయిలో కార్యకలాపాలు కొనసాగించాలని తెలిపారు. యూనిట్ ఏర్పాటుకు కావలసిన వసతి, ఫర్నిచర్, కంప్యూటర్లు సమకూర్చవలసిందిగా మండల అభివృద్ధి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రణాళిక అధికారి జి.రామారావు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

విశాఖ డెయిరీలో వేతన కార్యదర్శులకు, హెల్పర్లకు కనీస వేతనం చెల్లించాలి

విశాలాంధ్ర - అనకాపల్లి: విశాఖ డెయిరీ వేతన కార్యదర్శులు, హెల్పర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) సమావేశం వై.విజయ్ కుమార్ మీటింగ్ హాల్లో శనివారం జరిగింది. ఈ సమావేశంలో యూనియన్ అధ్యక్షులు పెంటకోట సత్యనారాయణ మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా డెయిరీ అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న నేటికీ మాకు కనీస వేతనం చెల్లించకపోవడం బాధాకరమన్నారు. డైరీ యాజమాన్యానికి అనేకసార్లు కనీస వేతనం అమలు చేయాలని, గ్రాడ్యుటి 5 లక్షలు,డ్యూటీ టైమింగ్స్‌ను ఫిక్స్ చేయాలని కోరిన యాజమాన్యం కనీసం స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు. కనీస వేతనం ఇవ్వాలని డైరీ యాజమాన్యంతో చర్చలు జరిపిన సందర్భంలో 20% పెంచి జీతాలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. కానీ హామీ అమలు చేయడంలో 200 లీటర్ల లోపు ఉన్న పీఎస్ లకు హెల్పర్లకు 20 శాతం జీతాలు పెంచలేమని మాట తప్పడం వేతన కార్యదర్శులను, హెల్పర్స్ మోసం చేయడమే అన్నారు. మా న్యాయమైన డిమాండ్ల కోసం సోమవారం న ఉత్తరాంధ్రలో ఉన్న అన్ని కలెక్టర్ కార్యాలయాలకు స్పందనలో ఫిర్యాదులు చేయుచున్నామని తెలిపారు. విశాఖ డెయిరీ యాజమాన్యం నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం పెద్ద ఎత్తున ఆందోళనకు కార్యాచరణ రూపొందించుకున్నామని సత్యనారాయణ తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజాన దొరబాబు, గౌరవ అధ్యక్షులు వైన్ భద్రం మాట్లాడుతూ. విశాఖ డైరీ వేతన కార్యదర్శిలు హెల్పర్స్ నిర్వహించబోయే పోరాటంలో ముందు ఉండిపోరాడుతామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో గంగుపం కనకారావు,సూర్యారావు, ప్రసాద్ సన్యాసినాయుడు, రామారావు, అచ్చం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ రంగనాయకులకు ఘన సన్మానం

విశాలాంధ్ర - పాయకరావుపేట: రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ దూళి ంగనాయకులను పాయకరావుపేట మండలానికి చెందిన పలువురు యాదవ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిన్నింటి సూరిబాబు, దువ్వ శ్రీనివాస్, తాడివర్తి కాసులు, బుద్దాల శ్రీను, కురుందాసు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభా విద్యాలయం విద్యార్థులకు షైనింగ్ స్టార్ అవార్డులు

విశాలాంధ్ర - సబ్బవరం: మండలంలోని స్థానిక ప్రతిభా విద్యాలయం విద్యార్థులకు షైనింగ్ స్టార్ అవార్డులు లభించినట్లు కరెస్పాండెంట్ ఆదిరెడ్డి రమణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యా రంగంలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం షైనింగ్ స్టార్ అవార్డులను ప్రదానం చేస్తున్నారని, ఈ 'షైనింగ్ స్టార్' అవార్డుకు మండలానికి ఆరుగురు విద్యార్థులను ఎంపిక చేయగా అందులో ముగ్గురు విద్యార్థులు ప్రతిభ విద్యాలయంకు చెందిన వారు కావడం గర్వకారణమన్నారు. తమ పాఠశాలకు చెందిన పదోతరగతి విద్యార్థులు వంక గ్రీష్మంత్ చరణ్, గొర్లి యజ్ఞ శ్రీ, గల్లా గీత చంద్రికలు ఎంపికైనట్లు అయన తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అదిరెడ్డి రమణ, ప్రిన్సిపాల్ అన్నీ జోసెఫ్, డైరెక్టర్ శరత్ తేజ, ప్రధానోపాధ్యాయురాలు కనకమహాలక్ష్మిలు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

ఘనంగా అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర - చోడవరం: చోడవరం మండలంలోని రామజోగిపాలెం గ్రామంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి నూతన ఆలయ, విగ్రహ ప్రతిష్ట శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ మాజీ ఉప ముఖ్య మంత్రి బూడి ముత్యాలనాయుడు, పరవాడ మండల పరిషత్ అధ్యక్షులు పైల శ్రీనువాసరావు, దేవరాపల్లి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూరె బాబురావులు విచ్చేసి, స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపి, స్వామి వారి అనుగ్రహం పొందారు. గ్రామస్థులు సహాయ సహకారములతో విగ్రహ ప్రతిష్ట అనంతరం భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా తాడుపెద్దు అచ్చు

విశాలాంధ్ర - అనకాపల్లి: గవరపాలెం శ్రీ చిన రామాదేవాలయం సూరిశెట్టి వారి తాడుపెద్దు అచ్చు కార్యక్రమం వైభవంగా జరిగింది. చినరామా దేవాలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ విల్లూరి పైడారావు, లీడర్ అధినేత వి.వి.రమణమూర్తి, దేవాలయ ధర్మకర్త విల్లూరి మహాలక్ష్మి నాయుడు, సోదిశెట్టి వారి తాడుపెద్దు నిర్వాహకులు పిల్లాలక్ష్మణరావు ఆధ్వర్యంలో జిల్లాలో 38 తాడు పెద్దులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో గ్రామాల నుంచి వచ్చిన భక్తులు 38 గరిడీలు పాల్గొన్నాయి. మధ్యాహ్నం పదివేల మంది భక్తులకు వివిధ గ్రామాల నుంచి వచ్చిన సేవ గరిడీ సేవకులకు కీర్తిశేషులు విల్లూరి మహాలక్ష్మి నాయుడు కుమారుడు వి.వి.రమణమూర్తి ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన రామా యుజన సంఘం సభ్యులు సేవాగరిడి సభ్యులు సూరిశెట్టి వారి కుటుంబ సభ్యులు పొలిమేర వారి కుటుంబ సభ్యులు, శంకర్రావు, ఎల్లయ్య, శివ గోపాల్, అరవింద్ మహిళలు పాల్గొన్నారు.

క్రీడాకారులకు క్రికెట్ కిట్లు పంపిణీ

విశాలాంధ్ర నక్కపల్లి: అనకాపల్లి జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేడేటి శంకర్ పెళ్లి రోజు సందర్భంగా నక్కపల్లి రెల్లీ కాలనీ క్రీడాకారులకు క్రికెట్ కిట్లు పంపిణీ చేసినట్లు శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులు మాట్లాడుతూ ఇటువంటి మంచి కార్యక్రమాలు చేస్తున్నందుకు శంకర్ అభినందించారు.

ఇంటర్ బెటర్మెంట్ ఫలితాలలో శ్రీ చైతన్య విద్యార్థులు విజయదుందుభి

విశాలాంధ్ర - అనకాపల్లి: ఇంటర్మీడియట్ బోర్డ్ శనివారం ప్రకటించిన ఇంటర్ బెటర్మెంట్ ఫలితాలలో శ్రీ చైతన్య విద్యార్థులు విజయదుందుభి మోగించారని ప్రిన్సిపల్ సుబ్బారావు తెలిపారు. బొండా భువన కృతి (466/470), కర్రి లిఖిత శ్రీ (466/470), దారపు ఇరిక(465), కంట్రెడ్డి పూజా చతుర్వి (465), యెల్లంశెట్టి తేజ ఖిరుద్ (465), వరద భావన(465), కొణతల యశస్విని (465), కాంద్రేగుల ప్రసన్న లక్ష్మి (465), పయ్యావుల చరణ్య (465), చెల్లపిల్ల అపురూప్ (465), చందనాటి మణికంఠ (465), పితకంశెట్టి. మేఘన శ్రీ (465), వుప్పల. శ్రీలత (465) అడారి శ్రావ్య (465), దుడ్డి యోగిత (465) మార్కులు సాధించినట్లు తెలిపారు. 470కి గానూ 460 కంటె ఎక్కువ మార్కులు వచ్చిన వారు 55 మంది ఉన్నారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ ఫలితాలు సాధించిన విద్యార్థులకు కృషి చేసిన అధ్యాపక బృందానికి ఎగ్జిక్యూటివ్ డీన్ బంగారు బాబు, ఎ.జి.ఎమ్ పి. శ్రీనివాస్ కళాశాల ప్రిన్సిపాల్, ఏవో. ప్రతాప్ అభినందనలు తెలిపారు.

జఅమ్మ పేరుతో మొక్కలు నాటుదాం

విశాలాంధ్ర -సబ్బవరం: ప్రతి ఒక్కరూ తల్లి పేరుతో ఒక మొక్క నాటాలని సబ్బవరం సీఐ జి రామచంద్రరావు పిలుపునిచ్చారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణలో భాగంగా సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు కూడా అమ్మ పేరుతో ఒక మొక్కను నాటి, ఇతరులు కూడా నాటేలా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై దివ్య, ప్రపంచ పర్యావరణ దినోత్సవం జిల్లా కో కన్వీనర్ గోటీవాడ సామ్రాట్ కుమార్, మండలం కన్వీనర్ రెడ్డి రామునాయుడు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మండల చక్రవర్తి, భూపతి అప్పారావు, ఆకాష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాలికా సాధికారతకు ఎన్టీపీసీ కృషి అభినందనీయం

విశాలాంధ్ర - పరవాడ: బాలికా సాధికారతకు ఎన్టిపిసి యాజమాన్యం చేస్తున్న కృషి అభినందనీయమని అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ అన్నారు. విద్యార్థులకు ఎన్టిపిసి అందిస్తున్న ప్రోత్సాహకాన్ని విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సింహాద్రి ఈడి అండ్ ప్రాజెక్ట్ హెడ్ సమీర్ శర్మ సంస్థ చేపడుతున్న సేవలను కలెక్టర్ కు ఈ సందర్భంగా వివరించారు. ఎన్టీపీసీ సీఎస్ ఆర్ పథకం ద్వారా ప్రభావిత ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి ప్రత్యేక నిధులు ఖర్చు చేస్తున్నామని, ప్రధానంగా బాలికల డ్రాపౌట్లు నిరోధించేందుకు పని చేస్తున్నామని చెప్పారు. విద్యార్థినులలో ఆత్మవిశ్వాసం నింపేదుకు, వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు గర్ల్ ఎంపవర్‌మెంట్ మిషన్ (జెమ్) పేరుతో ప్రతి సంవత్సరం బాలికలకకు నెలరోజుల పాటు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని ఈడీ పేర్కొన్నారు. చదువుతోపాటు విద్యార్థినులకు కళలు, యోగా, డ్రాయింగ్, నృత్యం తదితర అంశాలలో నిపుణులతో తర్ఫీ దును ఇప్పించామన్నారు. తాము కల్పిస్తున్న ఈ అవకాశాన్ని విద్యార్థినులు సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. శిక్షణ పొందిన బాలిక లు భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ముగింపు సందర్భంగా వర్క్‌షాప్‌లో శిక్షణ పొందిన బాలికలు మైమ్ ప్రదర్శన, నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన 120 మంది బాలికలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, యూనియన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

యోగాతోనే ఆరోగ్యం: డీఈఓ

విశాలాంధ్ర - అనకాపల్లి: ప్రాథమిక స్థాయి నుండే విద్యార్థులకు యోగా నేర్పించాలని జిల్లా విద్యా శాఖ అధికారి గిడ్డి అప్పారావునాయుడు అన్నారు. యోగాంధ్ర -2025 కార్యక్రమంలో భాగంగా శనివారం అనకాపల్లి పట్టణం రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఆయుష్ శాఖ సహకారంతో ఉదయం ఏడు గంటలకు జిల్లా విద్యా శాఖ సిబ్బంది , ఉపాధ్యాయ సంఘాలతో యోగాంధ్ర ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ యోగా ప్రదర్శనలో యోగ గురువు దొరమ్మ నాయుడు, బి అప్పారావులు ఈ కార్యక్రమాన్ని నడిపిస్తూ యోగాలోని ఆసనాలు బ్రీతింగ్ టెక్నిక్స్ అన్నీ కూడా చేసి చూపించి అందరితో చేయించారు. జిల్లా విద్యా శాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు మాట్లాడుతూ. క్రమం తప్ప కుండ యోగా సాధన చేస్తే మన ఆరోగ్యం అన్ని విధాల అనుకూలంగా ఉంటుం దన్నారు. యోగ ప్రాధాన్యతను ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులకు తెలియజేయ వలసిన అవసరం ఉందన్నారు. జిల్లా ఆయుష్మాన్ అధికారిని డాక్టర్ కె.లావణ్య మాట్లాడుతూ ప్రతిరోజు యోగా చేసినట్ల యితే అందరూ ఆరోగ్యంగా జీవిస్తారని ఒత్తిడి నుంచి ఉపశమనం పొందుతా రన్నారు. జిల్లా విద్యా శాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు ఆధ్వర్యంలో యోగపై అవగాహన ర్యాలీని రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియం నుండి చిన్న నాలుగు రోడ్లు కూడలి వరకు నిర్వహించి యోగాంధ్ర పై ప్రజలను చైతన్య పరచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ డి ఓ రమణ, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి మోటూరు నాగేశ్వరరావు, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకట్రావు, మహా లక్ష్మి నాయుడు, మండల విద్యాశాఖ అధికారులు, ఉన్నత పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, వ్యాయామ అధ్యాపకులు, ఉపాధ్యాయులు, ఆయుష్, యోగా విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

తక్షణమే ఉపాధి కూలీల బకాయిలను విడుదల చేయాలి

విశాలాంధ్ర - అనకాపల్లి: గ్రామీణ ఉపాధి హామీ కూలీల వేతన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని సిపిఐ మండల కార్యదర్శి వియ్యపు రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలం వెంకుపాలెం గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో సమావేశమై మాట్లాడుతూ స్వగ్రామాలలోనే పనులు కల్పించి వలసలు నివారించాలని చట్టపరంగా తీసుకొచ్చిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం లక్ష్యాన్ని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కూలీలలో ప్రతి కుటుంబానికి ఏడాదికి 200 రోజుల పని దినాలు కల్పించాలని అన్నారు. అవసరమైన పనిముట్లు వేసవి అలవెన్స్, మంచినీరు, మజ్జిగ ప్రథమ చికిత్స కిట్లు, టెంట్లు ఇవేవీ ప్రభుత్వం నుంచి అంద లేదని గతంలో ఇవన్నీ అరకొరగా ఉండేవని పదేళ్లగా ప్లే స్లిప్పులు, మెడికల్ కిట్లు, గాని టెంట్లు, గాని ఇవేవీ ప్రభుత్వం నుంచి అందలేదని కూలీలు వాపోయారు అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలపరిచి కూలీల వలసల నివారణకు తగు చర్యలు చేపట్టాలని ప్రతి కుటుంబానికి 200 రోజుల పని దినాలను 700 రూపాయల వేతనం కల్పించే విధంగా ప్రభుత్వాల చొరవ తీసుకోవాలని తద్వారానే వలసలు వెళ్లకుండా స్వ గ్రామాలలోనూ ప్రజలు జీవిస్తారని అన్నారు.

ప్రతిభా అవార్డులలో శ్రీభవాని విద్యానికేతన్ ప్రభంజనం

విశాలాంధ్ర - అచ్యుతాపురం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన పదవ తరగతి ప్రతిభ అవార్డులో అచ్యుతా పురం శ్రీ భవాని విద్యానికేతన్ ప్రభంజనం సృష్టించింది. మండలంలో ఆరు అవార్డులు ప్రకటించగా శ్రీ భవాని విద్యానికేతన్ పాఠశాలకు చెందిన విద్యార్థులు రెడ్డి ప్రసన్న, కామిరెడ్డి యజ్ఞశ్రీ, లక్కరాజు ధరణి, శివం ఆశ్రిత, సత్తాడ లోహిత్ కుమార్, నల్లి మేనక 5 అవార్డులను సొం తం చేసుకొని అనకాపల్లి జిల్లాలో రికార్డు సృష్టించారు. ఐదు ప్రతిభా అవార్డులు తమ పాఠశాలలో విద్యార్థులకు రావడంపై పాఠశాల కరస్పాండెంట్ సంతోష్ కుమార్, వ్యవస్థాపకులు మూర్తి ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. పాఠశాలపై తల్లిదండ్రుల్లోనూ, ప్రజల్లోనూ ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి నిరంతరం నూతన విద్యా విధానాలు, బోధనలను ప్రవేశపెడ తామన్నారు. ఈ ఏడాది నుంచి సీబీఎస్ఈ గుర్తింపుతో నూతన సిలబస్‌తో విద్యార్థుల భవిష్యత్తు కోసం అడుగులు వేస్తున్నామ న్నారు. ప్రతిభా పురస్కారాలు సాధించిన విద్యార్థులకు తల్లిదండ్రులకు ఉత్తమ ఫలితాలు సాధనకు కృషి చేసిన అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు.

గోకులపాడులో సీసీ కెమెరాలు ప్రారంభించిన సీఐ

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలో గోకులపాడు గ్రామంలోని సీసీ కెమెరాలు నక్కపల్లి రూరల్ సీఐ ఎల్.రామకృష్ణ ప్రారంభించారు. గ్రామంలో భద్రత కొరకు గ్రామ జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు మత్తి కార్తీక్ ఆర్థిక సాయంతో ఏర్పాటు చేయడం జరిగింది. సిఐ మాట్లాడుతూ గ్రామ భద్రత కొరకు యువకులు ముందుకు రావడం అభినంద నీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఏ.విభూషణ్ రావు, గ్రామ సచివాలయం మహిళ పోలీస్ ఝాన్సీ, జనసేన గ్రామ శాఖ అధ్యక్షుడు నక్కా శ్రీను, జనసేన మండల ఐటీ కోఆర్డినేటర్ మాలెం రమణ, మాలెం చిన్న రాజు, పిల్లి నాగేష్, గొర్ల సురేష్ ,వల్లెల వాసు ప్రగడ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం మృతి తీరని లోటు



విశాలాంధ్ర - కశింకోట: విశాఖపట్నం 2 మాజీ ఎమ్మెల్యే, విశాఖ జిల్లా యాదవ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు పల్లా సింహాచలం మృతి యావత్ యాదవ్ జాతికి తీరని లోటని విశాఖ జిల్లా యాదవ సంక్షేమ సంఘం మాజీ ఉపాధ్యక్షులు నంబారు సత్యారావు తెలిపారు. పల్లా సింహాచలం ఉమ్మడి విశాఖ జిల్లాలోని యాదవ్ జాతి అభివృద్ధికి ఎంతో కృషి చేశారని సందర్భంగా తెలిపారు. జిల్లాలోని ప్రతి పల్లెలో పర్యటించి యాదవ జాతిని చైతన్య పరిచారని సత్యారావు పేర్కొన్నారు. యాదవ కులస్తులు మహోన్నతమైన వ్యక్తిని కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని నంబారు సత్య రావు తెలిపారు .

చీరలు, దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - పరవాడ: 79వ వార్డు లంకెలపాలెంలో రౌతు దేవుడమ్మ దాలి నాయుడు వర్ధంతిని పురస్కరించుకొని రౌతు కుటుంబ సభ్యులు శనివారం పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. 300 మంది పేద మహిళలకు చీరలు, 200 మంది వృద్ధులకు, సానిటరీ సిబ్బందికి దుప్పట్లు అందజేశారు. రౌతు కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముందుగా దేవుడమ్మ దాలినాయుడు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ దంపతులు, కుటుంబ సభ్యులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

ఆరిలోవ అడవిలో ప్రయాణికుల అవస్థలు

విశాలాంధ్ర - గొలుగొండ: మండలంలో ఆరిలోవ అటవీ ప్రాంతంలో ఆర్ అండ్ బి రోడ్డు గుంతలు పడి ప్రమాద భరితంగా దర్శనమిస్తుంది. గతంలో ఈ రహదారిపై ప్రయాణించేందుకు ఇబ్బందికరంగా ఉండడంతో గత వైసీపీ ప్రభుత్వం హయాంలో రోడ్డు వేయడం జరిగింది. అయితే అడవి మధ్యలో అక్కడ ఉన్న కల్వర్టులు నిర్మించేందుకు కొంతమేర తారు రోడ్డు వేయకుండా అప్పట్లో వదిలేశారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో మధ్య ఉన్న రోడ్డు ప్రమాదకరంగా మారి గుంతలు ఏర్పడి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ రహదారిపై నిత్యం ఏలేశ్వరం, రాజమండ్రి, కొయ్యూరు వంటి ప్రాంతాలకు నిత్యం రాకపోకలు ప్రజలు చేస్తుంటారు. అయితే అటవీ మార్గంలో రహదారి చిందరవందరగా ఉండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రయాణించవలసిన దయనీయ పరిస్థితులు వారికి ఏర్పడుతున్నాయి. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం అధికారులు ఈ గుంతలను సరిచేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు.

మధ్యాహ్న భోజనం పథకం మండల అధ్యక్షునిగా ఒమ్మి నూకరాజు

విశాలాంధ్ర - నర్సీపట్నం: మధ్యాహ్న భోజనం పథకం నిర్వాహకుల సంఘం నర్సీపట్నం మండల అధ్యక్ష కార్యదర్శులుగా ఒమ్మి నూకరాజు యాదవ్, బొంతు సత్యవేణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని సంఘం జిల్లా అధ్యక్షురాలు ప్రసన్న తెలిపారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గంతోపాటు సభ్యుల పరిచయ కార్యక్రమం శనివారం జిల్లా పరిషత్ హైస్కూల్ (మెయిన్)లో జరిగింది. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం పథకం కార్మికులు సమస్యల పై యూనియన్ పరంగా పోరాటం చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. కనీస వేతనం అమలు, గ్యాస్ సబ్సిడీ, ఐడెంటి కార్డులు ఇవ్వాలని, డిమాండ్ చేశారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలన్నారు. చిత్తా నూక రత్నం, కురచా లోవ లక్ష్మి, కాళ్ళకుమారి, లోవకుమారి, రవణమ్మ, వరలక్ష్మి, మణి, చిట్టితల్లి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కశింకోట నూరి మసీదులో బక్రీద్ వేడుకలు

విశాలాంధ్ర - కశింకోట: కశింకోట నూరి మసీదులో బక్రీద్ వేడుకలు ముస్లిం సోదరులు ఒకరికొకరు ఆలింగనల మధ్య స్నేహభావాన్ని పెంపొందించుకుంటూ ఆనందంగా జరుపుకున్నారు. శనివారం బక్రీద్ పండుగ సందర్భంగా మేజర్ పంచాయతీ కశింకోట నూరి మసీదులో మత గురువు జియా హుల్ రెహమాన్ సమక్షంలో పవిత్ర ప్రార్థనలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈద్ అల్ అదా (బక్రీద్) త్యాగానికి ప్రతీక ఈ పండుగ అన్నారు ఖురాన్ ప్రామాణికంగా అల్లా ఆదేశానుసారం ఇబ్రహీం ప్రవక్త తన కుమారుడైన ఇస్మాయిల్ బలి ఇవ్వడానికి తీసుకువెళ్లే సంప్రదాయాన్ని స్మరిస్తూ ప్రపంచంలోని ముస్లింలు జరుపుకునే వార్షిక పండుగ నేడు మనం జరుపుకుంటున్నామన్నారు. టిడిపి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు, నూరి మసీదు నూతన అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డ ఎస్ కె రెహమాన్ (బాబర్) మాట్లాడుతూ భక్తికి విశ్వాసానికి, త్యాగనిరతికి, దాతృత్వానికి ప్రతీకగా నిలిచే ఈ బక్రీద్ పర్వదినాన్ని సమాజంలో ఐక్యత, సోదర భావం, సౌభ్రాతృత్వం పరిమళించేలా మనం ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మసీదు మాజీ అధ్యక్షులు షెహద్ రెహమ్ తుల్లా, హాజీ హసన్ మాస్టారు, ఎంఏ రబ్బాని, ఎస్. ఎం.ఎం.ఏ అలీ, సయ్యద్ మహబూబ్ సుభాని, అబ్దుల్ రజీక్ ,సయ్యద్ అన్వర్, ముస్తఫా, అబ్దుల్ రషీద్ ఖాన్, ఇంతియాజ్ షరీఫ్, ఎంఏ షఫీ, ఎంఏ మున్నా, షేక్ గౌస్, షేక్ సత్తార్ పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్త కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - సబ్బవరం: సబ్బవరం మేజర్ పంచాయతీ పెదనాయుడుపాలెం గ్రామంలో ఈనెల 4న మృతి చెందిన టిడిపి కార్యకర్త రెడ్డి సన్యాసిరావు కుటుంబానికి విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు, ఏపి ఆయిల్ ఫీడ్ చైర్మన్ గండి బాబి సొంత నిధులతో రూ.పదివేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గండి ముత్యాలనాయుడు, కార్యదర్శి కోరాడ శ్రీనివాసరావు, మాజీ ఎంపిపి గండి దేముడు, రెడ్డి దేముడు బాబు, పోతల అప్పలనాయుడు, గండి సత్యం, పోతల కనకరాజు, గండి దేముడు, బర్ల రమణ, లెక్కల అప్పలనాయుడు, పోతల (ఎన్‌బిజసి) రమణ, రెడ్డి రాజు, ఎస్.పరదేశి పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నారా లోకేష్

విశాలాంధ్ర - అనకాపల్లి: ఎన్నికల్లో నిరుద్యోగ యువతీ యువకులకు ఇచ్చిన ఎన్నికల హామీ ప్రకారం సూపర్ సిక్స్ పథకంలో మెగా డీఎస్సీ ప్రకటిస్తామని, చెప్పి ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించి ఎన్నికలు నిర్వహించిన ఘనత కూటమి ప్రభుత్వానికి విద్య ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ కే సాధ్యమైందని మాజీ శాసనమండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు శనివారం పార్లమెంట్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు విద్య ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ కు అభినందనలు తెలియజేశారు. మెగా డీఎస్సీ పరీక్షలను విశాఖ అనకాపల్లి జిల్లాలో ప్రశాంతమైన వాతావరణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పారదర్శకంగా పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని నాగ జగదీష్ అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ పాటిస్తామని జగన్ రెడ్డి మాటలు కోటలు దాటేయే తప్ప ఒక్క టీచర్ పోస్టు భర్తీ చేయలేకపోయిన అసమర్థ ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డి మిగిలారని, నాటి విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ బదిలీలు పేరుతో 50 కోట్లు ఉపాధ్యాయులు నుండి దోచుకున్నారని, అదే కూటమి ప్రభుత్వంలో బదిలీలు పదోన్నతులు కూడా ప్రారంభించారని, 27 వేల స్కూల్ అసిస్టెంట్ బదిలీల చట్టంతో ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా బదిలీలు చేయడం కూటమి ప్రభుత్వానికే దక్కిందని నాగ జగదీష్ అన్నారు. అదేవిధంగా 4000 మంది టీచర్లకు పదోన్నతులు కూడా కల్పించారని, నూరు శాతం అక్షరాక్షత సాధన లక్ష్యంగా అక్షర ఆంధ్ర పేరుతో ప్రత్యేక కార్యక్రమం రూపొందించడం శుభ

పరిణామని నాగ జగదీష్ అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో నూతన విద్యా విధానం పేరుతో విద్యా వ్యవస్థను సర్వనాశనం చేసి దీని మూలంగా ఆరు లక్షల మంది పేద విద్యార్థులు విద్యకు దూరమయ్యారని, అటువంటి పరిస్థితి రాకుండా ఎప్పటికప్పుడు విద్యాశాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఉపాధ్యాయ సంఘాల అభిప్రాయాలను తీసుకొని,ప్రజాస్వామ్యబద్ధంగా సంస్కరణలను చేపట్టతున్నారని నాగ జగదీష్ అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం 12వ తేదీన తల్లికి వందనం పథకం ద్వారా జూన్ 12వ తేదీన విద్యా సంవత్సరం ప్రారంభం రోజున ఒకటనుండి 12వ తరగతి చదువుతున్న ప్రభుత్వ పాఠశాలలు ఇతర పాఠశాలలో చదువుతున్న అందరికీ ఒక తల్లికి ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ వారి ఖాతాల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జామ చేస్తామని చెప్పిన ప్రకారం అమలు చేస్తున్న ఘనత పారదర్శక ప్రభుత్వానికి నిదర్శనం అని నాగ జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో బోడి వెంకటరావు మల్లా శివన్నారాయణ కాండ్రేగుల ముకుంద గొంప మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్లపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర శృంగవరపుకోట: మండలంలో ఉపాధి హామీ ఫీల్డ్ స్థాయి అధికారులు మాకు తెలియకుండా మా శ్రమను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ పని బహిష్కరిస్తూ నిరసన తెలిపిన సంఘటన శనివారం నాడు జరిగింది. పూర్తి వివరాల్లోకి వెళితే మండల పరిధిలో గల ముషిడిపల్లి పంచాయతీ కి సంబంధించి ఫీల్డ్ అసిస్టెంట్ మరియు టెక్నికల్ అసిస్టెంట్లు కలిసి మా శ్రమను దోచుకుంటున్నారని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ మెట్లు, వేతన దారులు మాట్లాడుతూ తమకు గడిచిన కొద్ది సంవత్సరాల నుండి ఫీల్డ్ అసిస్టెంట్ చాలా అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పనిచేసిన పని దినాల కంటే తక్కువ రోజులు మస్టర్లు వేసి శ్రమను దోచుకుంటున్నారని తెలిపారు. అలాగే విశాఖపట్నంలో ఆయన కుమారుడు ఉన్న 100 రోజులకు 98 రోజులు పని చేసినట్లు నమోదు చేసి పెద్ద ఎత్తున ఉపాధి కూలీ తీసుకుంటున్నాడని తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్ నచ్చితే ఒకలా నచ్చకపోతే ఒకలా కూలీ డబ్బులు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చేసిన పనికి ఫీల్డ్ మెజర్మెంట్ కు టెక్నికల్ అసిస్టెంట్ రాకుండా ఫీల్డ్ అసిస్టెంట్ చెప్పినట్లే తమకు పని దినాలు నమోదు చేస్తున్నారని తెలిపారు. తమకు అన్యాయం జరిగిందని ఉపాధి కూలీలు మొరపెట్టుకున్న అధికారులు తమను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనంతరం బెదిరింపులు కూడా వస్తున్నాయని తెలిపారు. ఈ ముసిడివల్లి పంచాయతీలో జరిగిన ఉపాధి

హామీ అవకతవకలు పై ఉన్నతాధికారులు లోతుగా దర్యాప్తు జరిపితే వాస్తవాలు బయటకు వస్తాయని గ్రామస్తులుకు న్యాయం జరగుతుంది అని తెలిపారు. దీనిపై ఎ పి ఓ. వి రమ్య ను వివరణ కోరగా ముషిడిపల్లి సంఘటన తమ దృష్టికి వచ్చిందని దీనిపై విచారణ జరిపి,బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.

వైసిపి నుండి జనసేన పార్టీలోకి భారీ చేరికలు

విశాలాంధ్ర - సబ్బవరం:మండలంలోని పలు గ్రామాలకు చెందిన ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, చెరువు ప్రెసిడెంట్ లు వైసీపీ నేతలు, కార్యకర్తలు జనసేన పార్టీలో సుమారు 400 మంది భారీగా చేరారు. మండలంలోని ఇరువాడ దరి ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో జనసేన పార్టీలోకి భారీ చేరికలు కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్

బాబు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పార్టీ నుండి జనసేన పార్టీలోకి చేరిన నేతలకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జనసేన పార్టీ లో చేరిన వారిలో సబ్బవరం-2 ఎంపీటీసీ బైలపూడి దేముడు తో పాటు 60 మంది, అమృతపురం ఎంపీటీసీ సింగంపల్లి శ్రీనివాసరావు తో పాటు 110 మంది,నారపాడు ఎంపీటీసీ వైస్ ఎంపీపీ- 2 మామిడి లక్ష్మి కొండా జీ తో పాటు 55 మంది,అలాగే సబ్బవరం మేజర్ పంచాయతీ నుండి 35 మంది,గాలి భీమవరం పంచాయతీ నుండి 36 మంది, అయ్యన్నపాలెం పంచాయత్ నుండి 20 మంది,వంగలి పంచాయతీ జెట్టి హేమంత్ కుమార్ తో పాటు 10 మంది, అలాగే బాటజంగాల పాలెం ఉపసర్పంచ్ షేక్ మదీనా, బోలెం శంకర్ తో పాటు 40 మంది వైసీపీ నుండి జనసేన పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ ప్రజా అభిమానం పొందిన వ్యక్తే నిజమైన రాజకీయ నాయకుడని, రాజకీయాలు వర్గ బేధాలు, గొడవల జోలికి పోకుండా తమ పార్టీలోకి చేరిన వారికి తన అన్నదమ్ములు గా కలుపుకొని పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ గ్రామాలలో అభివృద్ధి,సంక్షేమం దిశగా పని చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే నియోజవర్గం లో గత ఏడాది 125 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ పనులు చేశామన్నారు. గత ఏడాది చేసిన అభివృద్ధి పనులపై తమ పుట్టిన రోజు సందర్భంగా ఒక పుస్తకం కూడా విడుదల చేస్తామని అన్నారు. అలాగే తమ నియోజకవర్గంలో 54 పంచాయితీలు 10 వార్డుల పరిధిలో ఏ ఒక్క పని మిగలకుండా బాధ్యతగా పనిచేస్తానని స్పష్టం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసి లన్ని సీట్లు గెలిపించాలని, వైసీపీ పార్టీని ఖాళీ చేయాలన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పంచాయతీలకు అన్ని అధికారాలు ఇచ్చారని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి ప్రభుత్వం ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు బలిరెడ్డి అప్పారావు, ఇందల వెంకటరమణ, సాలాపు వెంకటేశ్వరరావు, కర్రి కనకరాజు, గండి దుర్గాప్రసాద్,శరగడం రాము,బలిరెడ్డి రామకృష్ణ, మామిడి శంకర్రావు, గొర్లి కుమారస్వామి, బంతికోళ్ల పద్మ,పల్లా రమణ,సబ్బవరపు రమణ,గొర్లి నూకరాజు,బోకం స్వామి నాయుడు, కర్రి నరసింగరావు,టి శేఖర్, జెట్టి ప్రసాదు, పల్లి మంగరాజు,మండల ఎన్డీఏ కూటమి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

గుంటపల్లిలో 10 లీటర్ల నాటు సారా స్వాధీనం

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని గుంటపల్లి గ్రామంలో అనకాపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఎన్ఫోర్స్మెంట్ పోలీసులు దాడులు నిర్వహించి తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పాలిక ముసిలి వద్ద 10 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నారు. ముసిలి ని అరెస్ట్ చేసి కేసును పాయకరావుపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ కు తరలించారు. పాయకరావుపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్సై సోమయ్య కేసు నమోదు చేసి ముసిలిని ఎలమంచిలి కోర్టుకు తరలించగా, కోర్టు 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. ఈ దాడిలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ టి. వెంకట అప్పలనాయుడు, ఎస్సై పీవీ గిరి, సిబ్బంది ఎం.ఎస్. రాజు, మధుసూదన రావు, వి. సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బక్రీదు వేడుకలు

విశాలాంధ్ర నక్కపల్లి: మండలంలో శనివారం భక్తిశ్రద్ధలతో ముస్లిం సోదరులు బక్రీద్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు అప్పల పాయకరావుపేట చిన్నబోధిగలం పెద్ద బోధిగలం రామకృష్ణాపురం పెద్దదొడ్డుగోళ్ళు గ్రామాల్లో మసీదుల వద్ద ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిములు సోదరులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి, విశ్వాసానికి ప్రతీక బక్రీద్

జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: జిల్లాలో బక్రీద్ పండగ హిందూ-ముస్లిం సోదరుల మధ్య సోదర భావం పెల్లుబికి, పండగలో ఎటువంటి మత విద్వేషాలు, ఘర్షణలు, అల్లర్లు జరగకుండా ప్రశాంతయుతంగా ముగిసినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో బక్రీద్ పర్వదినాన జిల్లాలో ఎటువంటి మత ఘర్షణలు తలెత్తకుండా జిల్లా పోలీసుశాఖ చేపట్టిన ముందస్తు భద్రత చర్యలు సత్ఫలితాలిచ్చాయని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు. బక్రీద్ పండగను దృష్టిలో పెట్టుకొని జిల్లా వ్యాప్తంగా అన్ని మసీదుల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు, భద్రత ఏర్పాట్లును సంబంధిత పోలీసు అధికారులు సిసి కెమెరాలు, డ్రోన్స్ తోపర్యవేక్షించారు. మసీదుల వద్ద ప్రార్ధనలకు విచ్చేసిన ముస్లిం సోదరులకు హిందూ సోదరులు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతూ, మత సామరస్యానికి ప్రతీకగా నిలిచారన్నారు. కొన్ని మసీదుల వద్ద హిందువులు, ముస్లింలు సోదరభావంతో ఒకరినొకరు అలింగనం చేసుకొని, శుభాకాంక్షలు తెలుపుకొన్నారన్నారు. పట్టణంలో ముఖ్యమైన మసీదుల వద్దడ్రోన్స్ నిఘా ఏర్పాటు చేసి, ప్రార్ధనలకు వచ్చే ముస్లిం సోదరుల వాహనాల వలన ఎటువంటి ట్రాఫిక్‌కు ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు ముందస్తు భద్రత చర్యలు చేపట్టారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వివిధ మసీదుల వద్ద సంబంధిత పోలీసు అధికారులు, సిఐలు భద్రత విధులు నిర్వహించగా, విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, బొబ్బిలి డిఎస్పీ జి.భవ్యా రెడ్డి, చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘవులు బందోబస్తు, భద్రత ఏర్పాట్లును పర్యవేక్షించారు.

మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

విశాలాంధ్ర-రాజాం/రేగిడి: రేగిడి ఆమదాలవలస మండలం బాల కవివలస గ్రామంలో మత్తు పదార్థాలు, గాంజాయి, వల్ల కలిగే అనర్థాలు, సైబర్ క్రైమ్ ఫ్రాడ్స్ పై రాజాం రూరల్ సిఐ ఉపేంద్రరావు గ్రామస్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు.

సమన్వయంతో ఆసుపత్రి అభివృద్ధి అవినీతికి తావులేని వైద్య సేవలే లక్ష్యం

జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: జిల్లా కేంద్ర ఎన్టీఆర్ ఆసుపత్రి లో అవినీతి కి తవులేకుండా ప్రజలకు వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అన్నారు. శనివారం స్థానిక జిల్లా కేంద్ర ఎన్టీఆర్ ఆసుపత్రి లో ఎన్టీఆర్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ కో చైర్ పర్సన్ గా పాల్గొన్నారు. కలెక్టర్, శాసనసభ్యులు సమక్షంలో హాస్పటిల్ అభివృద్ధి కొరకు ఐదుగురు డైరెక్టర్లను , ఆరుగురు ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఎన్నుకోవడం జరిగింది. ఎన్నిక కాబడిన ఐదుగురు డైరెక్టర్లకు ఆసుపత్రి లో ఉన్న వివిధ విభాగాలకు పర్యవేక్షకులుగా నియమించడం జరిగింది.

ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లా ఆస్పత్రి అభివృద్ధి కొరకు అందరు కలిసికట్టుగాపని చెయ్యాలని, హాస్పిటల్ లో ఎక్కడ అవినీతి తవులేకుండా ప్రజలకు వైద్య సేవలు వైద్య అధికారులను ఆదేశించారు, గర్భిణీలకు చిన్నపిల్లలకు హాస్పటల్ లో మెరుగైన వైద్య సేవలు అందిచలని , సర్జికల్, గైనిక్, చైల్డ్ హెల్త్ సర్వీసెస్ , ఎన్టీఆర్ వైద్య సేవలు మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులను ఆదేశించారు ఈ సమావేశంలో అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం. బాలాజీ , జిల్లా ఆసుపత్రిల సమన్వయ కర్త శ్రీనివాసరావు, ఎన్.టి.ఆర్. వైద్యశాల సూపరింటెండెంటే డాక్టర్ కృష్ణ రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.